

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
మంగళవారం 20, జూన్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ప్రగతి పథం.. స్తంభాద్రి రథం

- సుడాతో మారిన అభివృద్ధి రూపురేఖలు
- దిగ్విజయంగా పూర్తైన మూడేళ్ళ ప్రగతి కాలం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:

ఖమ్మం నలుచెరుగులా ప్రగతి ముద్రలు కనిపిస్తున్నాయి. అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా పరుగులు తీస్తున్నాయి. ఏ మారుమూల పల్లెకు వెళ్లినా స్వచ్ఛ మల్లెలు విరబూస్తున్నాయి. ప్రగతిలో పల్లె, పట్నాల రూపురేఖలు మారాయి. ప్రతి గ్రామంలో రైతు వేదికలు, వన నర్సరీలు, పల్లె, ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, డంపింగ్‌యార్డులు దర్శనమిస్తున్నాయి. ఈ ప్రగతి చక్రంలోని మొదటి విభాగం సుడా. నాడు మురికికూపంతో కునారిల్లిన ఖమ్మం తెలంగాణకే రోల్ మాడల్‌గా నిలిచింది. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రత్యేక ప్రణాళిక, పట్టుదలతో స్తంభాద్రి నగరంగా తీర్చిదిద్దారు. తెలంగాణలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఖమ్మం నగరం ఒకటి. నగర అభివృద్ధి నమూనాను ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉన్నతాధికారులు మిగతా 2లో..





# సుడా చైర్మన్‌కు ఘన సత్కారం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం సుడా చైర్మన్‌గా బచ్చు విజయకుమార్ మూడు సంవత్సరాలు దిగుజ్వేయంగా పూర్తి చేసుకుని నాలుగో సంవత్సరం అడుగు పెడుతున్న సందర్భంగా బైపాస్ రోడ్ దొరపల్లి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపి అభినందించి మాట్లాడారు. సుడా వచ్చిన నాటి నుంచి పలు అభివృద్ధి కార్య క్రమాలు జరిగాయని, భూములు గాని పేదలు గాని ఎంతో ఉపయోగపడిందని సుడా వల్ల లాభమే గాని నష్టం లేదని అన్నారు. అన్ని వర్గాల వారిని కలుపుకుంటూ పోతూ ప్రజల మనలను పొందిన సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్‌ను శాలవతో సత్కరించారి వారితో ఉన్న అనుభూతిని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, సుధా డైరెక్టర్లు, రియల్ ఎస్టేట్ సభ్యులు, బిల్డర్ అసోసియేషన్ సభ్యులు, టీఎన్జీవో సభ్యులు, ప్రముఖ వ్యాపారస్తులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘల నాయకులు, వివిధ శాఖల అధికారులు అభిమానులు, శ్రేయోభిలాషులు మరియు పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## నెలాఖరు వరకు రూ.లక్ష బీసీ పథకం
# గడువు పొడిగించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం, జూన్ 19, కెరటం న్యూస్ :

వెనుకబడిన వర్గాల రూ.లక్ష పథకం గడువు మంగళవారం నాటితో ముగుస్తున్న నేపథ్యంలో ఈ నెలాఖరు వరకు పొడగించాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికీ అత్యధికులకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో పథకానికి అప్లై చేసుకోలేక పోయారని తెలిపారు. ఈ ధ్రువీకరణ పత్రాల కోసం తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుందని మిగతా 2లో..



## పంచాయతీలకు ఆదాయ వనరులుగా
# సంపద వనాలు

- కలెక్టర్ వీపీ.గౌతమ్
- నాయకన్‌గూడెంలో

మొక్కలు నాటిన కలెక్టర్

ఖమ్మం, జూన్ 19-కెరటం న్యూస్:

నీటిపారుదల శాఖ భూముల పరిరక్షణకు, గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరులకుగాను సంపద వనాలు ఏర్పాటుచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవం మిగతా 2లో..



# ప్రగతి పథం.. స్తంభాద్రి రథం

(మొదటిపేజీ తరువాయి..)

పరిశీలించారు. ప్రభుత్వం పట్టణ ప్రగతిలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులు నగర స్వరూపాన్నే మార్చాయి. ముఖ్యంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చొరవ, కృషితో నగరాభివృద్ధికి దండిగా నిధులు విడుదలవుతున్నాయి. ఆయన కృషితోనే ఏర్పాటైనా సుడా నేటికి మూడేళ్ల పూర్తి చేసుకుంది.

ఖమ్మం సుడా ఓ వైపు ఆదాయాన్ని సమకూర్చుకుంటూ మరో వైపు దశల వారీగా మంజూరవుతున్న నిధుల ద్వారా అభివృద్ధి పుంతలు తొక్కుతున్నది. మొదటి పాలకవర్గం ఏర్పడి మూడేళ్లు పూర్తై ప్రగతి పథంలో సాగుతున్నది. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్వయంగా పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకొని సుడా పాలకవర్గ సభ్యులు, అధికారులకు దిశానిర్దేశం చేస్తూ ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అభివృద్ధిని ఆకాంక్షించి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీ వెనువెంటనే కార్యరూపం దాల్చుతుండడం శుభపరి ణామం కాగా, పెద్ద ఎత్తున నిధుల మంజూరు పట్ల ప్రజలు సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చరిత్ర పుటల్లో నిలిచేలా ప్రగతి తిలకం దిద్దారు. నగరం నలుచెరగులా అభివృద్ధి ముద్ర వేశారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో రూ.వేల కోట్ల నిధులు మంజూరు చేయించి ఖమ్మం నగర రూపురేఖలు మార్చి వేశారు. చరిత్ర పుటల్లో నిలిచేలా ప్రగతి తిలకం దిద్దారు. నగరం నలుచెరగులా అభివృద్ధి ముద్ర వేశారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో రూ.వేల కోట్ల నిధులు మంజూరు చేయించి ఖమ్మం నగర రూపురేఖలు మార్చి వేశారు. ఖమ్మం నగరం దేశంలోని ప్రధాన నగరాలకు దీటుగా అభివృద్ధి చెందుతున్నది. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయా లను ప్రభుత్వం కల్పిస్తున్నది. తద్వారా అన్ని రంగాల్లో పురోగతి సాధించడంతోపాటు ఉపాధి కేంద్రంగా మారింది.



రాష్ట్రంలోని పట్టణాలతో పాటు వాటి సమీప గ్రామాల్లో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి కోసం పట్టణాభివృద్ధి సంస్థల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నది. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటయ్యే నాటికి తెలంగాణలో కేవలం రెండు పట్టణాభివృద్ధి సంస్థలు మాత్రమే ఉండగా ప్రస్తుతం వాటి సంఖ్య 10కి చేరింది. దేశంలో అత్యంత వేగంగా పట్టణీకరణ జరుగుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందున్నది. రానున్న కొన్ని సంవత్సరాల్లో సగం మంది తెలంగాణ ప్రజలు పట్టణాల్లోనే ఉంటారన్న అంచనాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 8 పట్టణాభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేసింది. అందులో భాగంగా ఖమ్మం జిల్లాకు స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) ఖమ్మం కార్పొరేషన్ తో పాటు సమీప 46 గ్రామాల పరిధిలోకి తీసుకొని అక్టోబర్ 24, 2017న రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు చెరువులు, నాలాలు, కుంటలు, వాగులు, నదులు, ఉపనదులను పరిరక్షించడం సుడా బాధ్యత. పట్టణాలు, గ్రామాల్లో స్థలాలను వెంచర్లుగా వేసి విక్రయిస్తున్నారు. ప్రతి ప్రాంతంలో కనీసం వెయ్యి ఎకరాల భూమిని వెంచర్లుగా వేసి కాలనీలు, వాణిజ్య భవన సముదాయాలకు అనువుగా అభివృద్ధి చేస్తున్నారు. ఇన్నాళ్లూ గతుకులమయంగా ఉన్న రోడ్లన్నీ.. రయ్ రయ్ మనేలా మారిపోయాయి. రోడ్డు పక్కనే ఉన్న ముళ్లకంపలన్నీ మాయమై.. రంగురంగుల పూల మొక్కలు, పచ్చని చెట్లు పల్లెకు స్వాగతం పలుకుతున్నాయి. ఎక్కడికక్కడ పేరుకుపోయి దుర్వాసన వెదజల్లే చెత్తంతా.. ఉదయాన్నే డంపింగ్ యార్డుకు తరలుతున్నది. రోడ్లపై పారే మురు గునీరు అండర్ డ్రైనేజీల నిర్మాణంతో కనుమరుగైపోయింది.. అంతా సుడా చొరవతోనే.

మూడేళ్ళ కాలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రగతి దిశగా అడుగులు ముందుకు వేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సుడాకు ఛైర్మన్ గా బచ్చు విజయ్ కుమార్ ను ఇతర 15 మంది సభ్యులతో కూడిన పాలకవర్గం నియమించింది. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అభివృద్ధి అడుగుల్లో సాగుతూ మంత్రితో కలిసి ప్రగతి ప్రస్థానంలో భాగస్వామ్యాలు అవుతున్నారు. రాబోయే 20 ఏళ్లలో సుడా పరిధిలోని జనాభా 20 లక్షలకు చేరుకుంటుందని అంచనాతో విద్యా,వైద్యం, రవాణా అవసరాలను దృష్టిలో పెట్టుకొని సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. ఇప్పటికే కోట్ల రూపాయలతో పనులు పూర్తి కాగా పలు పనులు కొనసాగుతున్నాయి. సుడా పరిధిలోని గ్రామాల అభివృద్ధి కొరకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి పనులు చేపట్టారు. రోడ్లు, డ్రెయిన్లు, లైటింగ్, బృహత్ ప్రకృతి వనం తదితర కార్యక్రమాలకు రూ.43.97 కోట్ల రూపాయలు వెచ్చించి నిర్దేశించిన విధంగా 90శాతం పనులు పూర్తి చేశారు. సుడా పరిధిలోని గ్రామాల్లో సెంట్రల్ డివైడర్లు, సిసి రోడ్డు,సెంట్రల్ లైటింగ్, డివైడర్ నిర్మాణం చేసి గ్రామ స్వరూపాలు మార్చారు. దీంతో గ్రామస్తుల హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. అలానే మండలంలోని వి. వెంకటాయపాలెంలోనూ రూ.2 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి సెంట్రల్ లైటింగ్, సీసీ రోడ్డు, డివైడర్ ను నిర్మించారు.

రఘునాథపాలెంకి మణిహారంగా 14 ఎకరాల సువిశాల స్థలంలో రూ.2 కోట్ల వ్యయంతో సుడా పార్క్, రాష్ట్రంలోనే తొలి బృహత్ పల్లెప్రకృతి వనంను సుడా అధ్వర్యంలో నిర్మించి పర్యాటకంగా అభివృద్ధికి కృషి చేశారు. మౌలిక సదుపాయాలు కల్పనలోనే కాదు రియల్ వ్యాపార రంగంలోనూ సుడా ప్రగతి పథంలో సాగుతున్నది. సుడా ఏర్పడక ముందు 10 ఏళ్ల లో లేఔట్లు ద్వారా స్థానిక సంస్థలకు గిఫ్ట్ చేయబడిన ఓపెన్ స్పేస్, గ్రీన్ బెల్ట్ స్థలాల వైశాల్యం 21.26 ఎకరాలు ఉంటే సుడా ఏర్పడిన 3 ఏళ్లలో స్థలాల వైశాల్యం షుమారు 100 ఎకరాలకు చేరుకుంది. ఇప్పటి వరకు79 వెంచర్లకు సుడా అనుమతులు మంజూరు చేసింది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత పట్టణాలు, నగరాల రూపురేఖలు మారిపోయాయి. గతంలో పురపాలక సంఘాలను పట్టించుకునే వారే కరువు. సీఎం కేసీఆర్ చొరవ, మంత్రి కేటీఆర్ ప్రత్యేక శ్రద్ధతో రాష్ట్రంలో అనేక నగరాలకు మాస్టర్ ప్లాన్లు సిద్ధం చేస్తూ పట్టణాభివృద్ధి సంస్థలను సైతం బలోపేతం చేస్తున్నారు. గజిబిజి గందరగోళానికి చెక్ పెడుతూ భవిష్యత్తులో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని చక్కని ప్రణాళికలను అందుబాటులోకి తెస్తున్నారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సారథ్యంలో రాష్ట్రంలోనే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ముందు వరుసలో ఉన్న ఖమ్మంకు సుడా ప్రగతి బాటలో తోడై నిలుస్తుంది. పట్టణ స్థానిక సంస్థ పరిధిలోని పౌరులకు మెరుగైన వసతులు కల్పించేందుకు పలు అభివృద్ధి పనులు చేపడుతున్నారు. నిధుల లభ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రాథమ్యాలవారీగా పనులు చేస్తున్నారు.

### పంచాయతీలకు ఆదాయ వనరులుగా

# సంపద వనాలు

(మొదటిపేజీ తరువాయి..)

పురస్కరించుకుని కూసుమంచి మండలం నాయకన్ గూడెంలో ఏర్పాటుచేసిన సంపద వనంలో కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా లో సంపద వనాల ఏర్పాటు క్రింద నీటిపారు దల శాఖ భూములను గుర్తించి, అట్టి భూములలో కలప, పండ్ల మొక్కలు నాటుటకు చర్యలు తీసుకుంటు న్నట్లు తెలిపారు. ఇట్టి కలప, పండ్ల నిచ్చే మొక్క లతో ఆయా గ్రామపం చాయితీల కు ఆదాయం చేకూరుతుందన్నారు. జిల్లాలో 13 బ్లాకులు, మొత్తం 15 ఎకరాల నీటిపారు దల శాఖ భూములను గుర్తించినట్లు, ఇట్టి భూముల్లో 6 వేల కలప, పండ్లనిచ్చే మొక్కలు నాటనున్నట్లు అన్నా రు. ఈ 13 బ్లాకుల్లో, కూసుమంచి మండలంలో 3, ఏన్కూరులో 3, కల్లూరులో 2, వేంసూ రులో 2, కొణిజేర్ల మండలంలో 3 బ్లాకులు ఉన్నట్లు ఆయన తెలిపారు. నాయకన్ గూడెం లో ఏర్పాటుచేసిన సంపదవనంలో 350 కలప, పండ్ల నిచ్చే మొక్కలు సోమవారం నాటినట్లు ఆయన అన్నారు. సంపదవనాల్లో నాటిన మొక్కలు పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని, నాటిన అన్ని మొక్కలు మనుగడ చెందేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ విద్యాచందన, ఎంపిడిఓ కరుణాకర్ రెడ్డి, అదనపు ఇజిఎస్ పిడి శిరీష, నాయకన్ గూడెం సర్పంచ్ కాసాని సైదులు గౌడ్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



### నెలాఖరు వరకు రూ.లక్ష బీసీ పథకం

# గడువు పొడిగించాలి

(మొదటిపేజీ తరువాయి..)

పేర్కొన్నారు. మీ సేవలో దరఖాస్తు చేసి తహసిల్దార్ కార్యాలయంలోని బాక్సుల్లో వేస్తే రోజుల తరబడి ఆ పెట్టెలు తెరిచే పరిస్థితి లేకుండా వేలాదిగా దరఖాస్తులు వస్తున్నాయని తెలిపారు. మరోవైపు ఈ పథకం గడువు సమీపిస్తుండడంతో దరఖాస్తుదారుల నుంచి తీవ్రమైన ఒత్తిడి వస్తుండడంతో విద్యార్థుల సర్టిఫికెట్లను పక్కకు పెట్టి ఈ దరఖాస్తుల మీదనే రెవెన్యూ సిబ్బంది దృష్టి కేంద్రీకరిస్తున్నారని పేర్కొన్నారు. రూ లక్ష బీసీ పథకం గడువు తేదీ పొడిగిస్తే విద్యార్థుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడానికి వీలవుతుందని సూచించారు. దీనికి తోడు రూ. లక్ష పథకం విషయంలో పైరవీలు కూడా ఊపందుకున్నట్లు తెలుస్తోందని, అధికారులు దీనిపై దృష్టి సారించి నిజమైన అర్హులకి లబ్ధి చేకూరేలా చూడాలని కోరారు. అధికార పార్టీ కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు పదుల సంఖ్యలో దరఖాస్తులు తీసుకువస్తే వెంటనే సైట్ ఓపెన్ చేసి వాటిని క్లియర్ చేస్తున్న అధికారులు, పైరవీలు లేని అప్లికేషన్లను మాత్రం రోజుల తరబడి పెండిరగ్లో పెడుతుండడం సరికాదని నున్నా పేర్కొన్నారు. బీసీ పథకం దరఖాస్తుల గడువు పొడిగిస్తే చాలా సమస్యలకు పరిష్కారం లభించే అవకాశం ఉన్న దృష్ట్యా తక్షణం ఈ నెలాఖరు వరకు పొడిగించాల్సిందిగా కోరారు.

## సమీకృత జిల్లా కార్యాలయంలో మొక్కలు నాటిన కలెక్టర్

**ఖమ్మం జూన్,19 :** రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవం కార్యక్రమంను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి ఉద్యోగి ఒక మొక్కను నాటి చెట్టుగా ఎదిగే వరకు దాని సంరక్షించాలని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పరందామరెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు వున్నారు.



# భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మన వేడుకలు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మన ప్రియతమ నేత భావి భారత ప్రధాని శ్రీ రాహుల్ గాంధీ కి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన లివైరా నియోజకవర్గ పిసిసి సభ్యులు వైరా నియోజకవర్గ ఇన్చార్జి మాలోత్ రాందాస్ నాయక్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ మన ప్రియతమ నేత భావి భారత ప్రధాని శ్రీ రాహుల్ గాంధీ గారు భారత్ జోడో యాత్ర చేస్తూ నఫ్రత్ చొడో భారత్ జోడో నినాదంతో కన్యాకుమారి నుచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసిన ఆదిపురుషుడు మన నాయకుడు అని అన్నారు రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో 2024 లో అధికారంలోకి వస్తుందని మన ప్రధాని రాహుల్ గాంధీనే అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు,ఎంపీటీసీ సభ్యులు మట్టురి కృష్ణారావు, పువ్వాళ్ళ వెంకటి, పాలేటి నరసింహారావు,పొదిల హరినాథ్,వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు,పల్లపు కొండలు,పనితి శ్రీను,దర్జీ చెన్నారావు,గొల్లపూడి కృష్ణారావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ రాము,బత్తుల శ్రీను,కోమరనేని కిరణ్, కురిచేటి వెంకటేశ్వర్లు(నడిపి), మెరుగు వెంకటి,నారపోగు రవి, తెల్లురి వీరయ్య,తోటకూర గోపి,మాడపాటి కిషోర్, షేక్ పండు,షేక్ షకీల్, బానోత్ రాము,తాటి పుల్లయ్య, పువ్వాళ్ళ రాము,అది ఆనందరావు,దురిశేట్టి నరసింహారావు,దాసరి గురవయ్య, ఏదునూరి వెంకటేశ్వర్లు,ఏదునూరి గోపి, బ్రహ్మరాసి హనుమంతరావు,ముత్యాల కోటేశ్వరరావు,బత్తుల వెంకటసాయి, తోటకూర వీరబాబు,రచ్చ స్టాలిన్, పమ్మి వెంకయ్య,కాకాటి ఏసు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇందిరమ్మ

# ఇంటికి రూ.5లక్షల ఆర్థిక సాయం

- రెండు లక్షల రైతు రుణమాఫీ
- కాంగ్రెస్ ప్రభుత్వంలోకి రాగానే రూ.500లకే గ్యాస్ సిలిండర్
- హత్ సే హత్ జోడో యాత్రలో మల్లు నందిని విక్రమార్క

వనం నాగయ్య, కెరటం న్యూస్



బోనకల్ మండలంలోనీ రావినూతల, జానకీపురం గ్రామంలో హాథ్ సే హాథ్ జోడోయాత్రకి ముఖ్య అతిథిగా సిఎల్పీ నాయకులు, మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క గారి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క గారు హాజరయ్యారు. గ్రామ శాఖ అధ్యక్షుడు వట్టికుంట కృష్ణయ్య ఆధ్వర్యంలో గ్రామంలో ప్రతీ గడప గడపకు పర్యటిస్తూ ప్రజలతో మమేకమై చేయి చేయి కలుపుతూ ప్రతి గడపను తడుతూ రాహూల్ గాంధీ సందేశాన్ని అందజేస్తూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని వారి చేతిలో చేయి వేస్తూ అడుగులు ముందుకేస్తున్నారు. అంతకు ముందు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఎర్పాటు చేసిన నూతన పార్టీ కార్యాలయాన్ని నందినీ విక్రమార్క గారి చేతుల మీదుగా ప్రారంభం చేశారు. ఆ తరువాత దివంగత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సంధర్బంగా నందినీ విక్రమార్క ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.... %దీ=ూ% పార్టీ మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారాన్ని దక్కించుకొని ప్రజల సంక్షేమాన్ని తుంగలో తొక్కారని బిఆర్ఎస్ పై వారు విరుచుకుపడ్డారు.

దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని ఇయ్యలేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ఇయ్యలేదన్నారు. రైతు రుణమాఫీ చేస్తామని మోసం చేశారు. అలాగే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా, ప్రభుత్వ అక్రమాలుతో నోటిఫికేషన్లు రద్దు చేస్తూ వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. ఇకపై మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ మీకు అండగా భట్టి విక్రమార్క ఉంటారనీ,మీకోసం మండుటెండల్లో 50లీ ఎండల్లో ఎండుతు,వానకు తడుస్తూ పాదయాత్ర చేస్తున్నారని ఎవరూ అదైర్య పడవద్దని భట్టి విక్రమార్క మీ అందరికీ దైర్యం చెప్పమన్నారనీ అన్నారు.ప్రతి సంక్షేమ పథకాన్ని కాంగ్రెస్ నిర్వర్తిస్తుందని, త్వరలో రాజన్న రాజ్యం రావాలని అందుకు మన అందరం కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. బానిసలుగా బతుకుతున్న ప్రజల బతుకులు మారే రోజులు ఆసన్నమైందని ప్రజలతో తేల్చి చెప్పారు. నియంత్రత్వ,అవినీతి పాలన అంతమొందించే సమయం ఆసన్నమైందని ఇక కొద్ది రోజులు సమయం మాత్రమే ఉందని వచ్చేది కాంగ్రెస్ రాజ్యమేనని భరోసానిచ్చారు. బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు కష్టాల్లో ఉన్నారని ప్రభుత్వ నిర్లక్ష్యంతో సంక్షేమ పథకాలు అమలు కాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రతి గడప గడపకు తిరుగుతూ భవిష్యత్తులో కాంగ్రెస్ అధికారంలో వస్తుంది అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందని తెలియజేశారు.

టిఆర్ఎస్ పాలనతో విసుగు చెందిన రాష్ట్ర ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వారి కష్టాలకు భరోసా ఇస్తూ భట్టి విక్రమార్క 1000కిలోమీటర్లు పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తూ వస్తున్నారని, ఖమ్మం జిల్లా నడి గడ్డపై ముగింపు సభ ఉంటుందనీ దానికి ప్రతీ గ్రామం నుంచి వందల సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ భవిష్యత్తులో రాబోయేది రైతురాజ్యమని గ్రామ ప్రజల్లో ఉత్సాహం నింపారు. మండలంలో ఇదే ఉత్సాహంతో హత్ సే హత్ యాత్ర ముందుకు సాగుతు ప్రతీ గడప తడుతూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, జెడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు,కో ఆప్షన్ సభ్యులు షేక్ జమాలుద్దీన్,కలకోట సొసైటీ ఛైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మారుపల్లి ప్రేమ కుమార్, ఎస్టి సెల్ అధ్యక్షుడు భానోత్ శ్రీనివాసరావు,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేబ్రోలు వేంకటేశ్వర్లు,గ్రామ శాఖ అధ్యక్షుడు వి.కృష్ణయ్య,అవునూరి సత్యనారాయణ, గాంధీ పథం నాయకులూ పాసంగులపాటి కోటేశ్వరరావు, యువజన కాంగ్రెస్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భద్రు,యువజన కాంగ్రెస్ నాయకులు ఏసుపోగు హేమూన్, సేవాదళ్ అధ్యక్షుడు చింతేటి సురేష్,బెడబుడగ జంగాల మండల అధ్యక్షుడు శ్రిపాటి నాగరాజు పెద్దబీరవల్లి గ్రామ కార్యదర్శి జి రామరావు,జి ఆనందరావు రావినూతల, జానకీపురం గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా అమలు చేయటమే కేసీఆర్ ధ్యేయం
- జూలూరుపాడు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు సమావేశంలో బాణోత్ మదన్ లాల్

వనం నాగయ్య, కెరటం న్యూస్





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు లో ఆర్కే కళ్యాణ మండపంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలకు సమావేశం ఆదివారం జరిగింది .ఈ సమావేశంలో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ ప్రజల్లోకి తీసుకెళ్లి కేసీఆర్ సంక్షేమ పాలన గురించి ప్రతి ఒక్కరికి ఇంటింటా వివరించాలని అన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలను దేశవ్యాప్తంగా ప్రజలకు అందించడం కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపు కొసం ప్రతి కార్యకర్త కృషిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకా ముందు ఎలాంటి పరిస్థితులు ఉన్నాయి, రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో సంక్షేమ పథకాలు ఏ విధంగా అమలు అవుతున్నాయి, వ్యవసాయ రంగానికి ఎలాంటి పెద్దపెట్టవేశారు, ఒక్కసారి ప్రజలు గమనించాలని అన్నారు. నిరంతరాయంగా వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ అందిస్తూ రైతు బీమా రైతు బంధు పథకాలను ప్రవేశపెట్టి అన్నదాతలకు నేనున్నానని భరోసా కల్పించిన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్, ఆడపిల్లల పెళ్లి తండ్రికి ఇబ్బందిగా ఉండకూడదని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టారు ప్రతి కుటుంబానికి నేనున్నానని భరోసా ఇచ్చారు ముఖ్యమంత్రి కేసీఆర్ , తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు .ఆ ప్రాజెక్టుల నిర్మాణం వల్ల రాష్ట్రంలో భూగర్భ జలాలు భారీగా పెరిగాయని రైతులు వ్యవసాయ బోరులు వేసుకుంటే పెద్ద ఎత్తున నీరు పడటం జరుగుతుందని చెప్పారు. భావితరాల భవిష్యత్తు కోసం చెట్లను నాటి వాటి ప్రాముఖ్యతను తెలిపేందుకు హరితహారం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టారన్నారు .తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎక్కడ కూడా దేశంలో లేని విధంగా 24 గంటల కరెంటు నిరంతరాయంగా అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు .దళితుల అభివృద్ధి కోసం వారు ఆర్థికంగా నిలబడెందుకు దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి 10 లక్షల రూపాయలు ఆర్థిక చేయూతని అందించి వారి కాళ్ళ మీద వాళ్ళు నిలబడి ఆర్థికంగా బలపడేందుకు దళిత బంధు పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. మండుటెండల్లో కూడా ప్రతి ఊరిలోను ఉన్న చెరువుల్లో నీరు నిండు కుండల ఉందని దానికి కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన మిషన్ కాకతీయ పథకమే అని అన్నారు. ప్రతి ఊరిలో చెరువులు నీళ్లతో కళకళలాడుతూ పంటలను పండించుకునేందుకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇలా చెప్పుకుంటూ పోతే ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజల కోసం వారి అభివృద్ధి కోసం నిరంతరాయంగా కృషి చేస్తున్నారని, అలాంటి ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి కూడా ముఖ్యమంత్రిగా చూడవలసిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రజలపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు,ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు



## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**నేలకొండపల్లి:** మండలంలోని రాజేశ్వపురం, చెన్నారం గ్రామాలలో బాధిత కుటుంబాలను పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి పరామర్శించి ఆర్థికసాయం చేశారు. మండలంలోని రాజేశ్వరపురం గ్రామంలో ఎంపీటీసీ జటంగి చంద్రమ్మ భర్త వెంకటేశ్వర్లు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సోమవారం వెంకటేశ్వర్లును పరామర్శించి, యాక్సిడెంట్ గల కారణాలను తెలుసుకొని ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని చేన్నారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన చేకూరి పవన్ కుటుంబాన్ని పరామర్శించి 10,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. పవన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్జ రమ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, నాయకులు కోటి సైదారెడ్డి, వజ్జ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## నేలకొండపల్లిలో ఘనంగా హరిత దినోత్సవం

**నేలకొండపల్లి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం హరిత దినోత్సవాన్ని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. ప్రతి గ్రామపంచాయతీలో ప్రజా ప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. నేలకొండపల్లి మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాల ఆవరణంలో హరిత దినోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పచ్చదనం పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి ఇంటా బయట మొక్కలు నాటే కార్యక్రమాన్ని విరివిగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే జమలారెడ్డి, సర్పంచ్ రాయపూడి నవీన్, ఎస్సై జి స్రవంతి, ఏపీఎం అశోక్ రాణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ పరంజ్యోతి, పంచాయత్ సెక్రెటరీ దేవేందర్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది శేషగిరిరావు పాల్గొన్నారు.

## మధిర ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన ఐపీఎస్ అధికారి అవినాష్ కుమార్

**మధిర,జూన్19(కెరటం న్యూస్):**

మధిర పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా ఐపీఎస్ అధికారి అవినాష్ కుమార్ సోమవారం బాధితులను స్వీకరించారు. రూర్కెలా ఐఐటి పూర్తి చేసినఅవినాష్ కుమార్ 2016లో ఐఎఫ్ఎస్‌కు సెలెక్ట్ అయి బాధితులను నిర్వహించారు. అనంతరం 2021లో ఐపీఎస్ కు సెలెక్ట్ అయ్యారు. మధిర పోలీస్ స్టేషన్లో ఐపీఎస్ అధికారి 3నెలలు ట్రైని ఐపీఎస్ గా అందుబాటులో ఉంటారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ముందుంటానని, మధిర ప్రాంత ప్రజానీకానికి అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో సిఐ మురళి, టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.







### దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఘనంగా

# హరితోత్సవం వేడుకలు

- **దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి వి గౌతమ్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌తో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్**



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సంబరాల్లో భాగంగా హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగరంలోని ఎన్ ఎస్ పీ కెనాల్ వాక్ వే, వెలుగుమట్లలో అడివిశాఖ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో తెలంగాణ రాష్ట్రంలో అడవుల సంరక్షణకు, అడవులను పెంపొందించుకునేందుకు పక్క ప్రణాళికలను అమలు చేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. గ్రామస్థాయి పంచాయితీలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ.. నర్సరీ కేంద్రాలు ఏర్పాటు చేయడం పెద్ద ఎత్తున మొక్కలు నాటించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంతో రాష్ట్ర వ్యాప్తంగా వాతావరణ సమ్మతుల్యం ఏర్పడిందని, తెలంగాణ ప్రజల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి కెసిఆర్ గారి పరిపాలన కొనసాగుతుందని తెలియజేశారు. విధి నిర్వహణలో బాధ్యతలు వహిస్తూ ప్రాణాలు కోల్పోయిన అటవీశాఖ అధికారులను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వివిధ అధికారులను, ప్రజాప్రతినిధులను ఎంపికైన వివిధ అవార్డులను ప్రధానం చేసి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాప్రతినిధులు, అడవి శాఖ అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- **యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు**
- **ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో సోమవారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,టీపీసీసీ పాధ్యక్షులు పోట్ల నాగేశ్వరావు,నగర కాంగ్రెస్ అధ్యక్షులు,ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు మహ్మద్ జావేద్,నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి లు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ సంకల్పం ఎంతో గొప్పదని తాను చేపట్టిన జోడో పాదయాత్ర దేశంలో పెను మార్పు సృష్టిస్తోందని, దేశ ఐక్యతకు రాహుల్ గాంధీ చేస్తున్న కృషిని సువర్ణక్షరాలతో లిఖించదగిందని కొనియాడారు. దేశం కోసం తన కుటుంబం ప్రాణాలు కోల్పోయిన దేశ సేవకు వెనకడుగు వేయని గొప్ప వ్యక్తి అని కొనియాడారు. రాహుల్ గాంధీ స్ఫూర్తితో సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తున్నారని ఈ యాత్రలతో కాంగ్రెస్ కు నూతన ఉత్తేజం కలిగిస్తుందని అన్నారు. బీ ఆర్ ఎస్, బిజెపి లవి రెండు ఒకే సిద్ధాంతాలని ఆ రెండు పార్టీలు కాల గర్భంలో కలిసి పోవాల్సిందే అని అన్నారు.రాహుల్ గాంధీ ని ప్రధాని పీఠం పై కూర్చోబెట్టి వారి రుణం తీర్చుకుందామని అన్నారు. అనంతరం యువజన కాంగ్రెస్అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ ఆధ్వర్యంలో చేపట్టిన రక్తదాన శిబిరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఖమ్మం నియోజకవర్గ పీసీసీ సభ్యులు పుచ్చకాయల వీరబద్రం,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,జిల్లా మైనారిటి అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, జిల్లా నాయకులు మద్ది వీరారెడ్డి,జిల్లా కిసాన్ కాంగ్రెస్ నాయకులు కోటేరు నర్సిరెడ్డి,నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరావు, మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు అన్వేష్ గౌడ్, నగర ఓబీసీ,మైనారిటీ,యస్ టి,సేవాదళ్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్,అబ్బాస్ భాయ్,శంకర్ నాయక్,%ూు% గౌస్, నల్లమల సత్యాంబాబు,గడ్డం వెంకటయ్య,బీరెడ్డి రమేష్,నూకారపు వెంకటేశ్వర్లు, యాసిన్,యాసబోయిన శ్రీశైలం,కొట్టేముక్కల నాగేశ్వరావు,తవిడబోయిన రవి, గాదర్ బాబు, రాంబాబు,మహామూద్,ఇబ్రహీం, ముజాహిద్దీన్,రియాజ్ పాల్గొన్నారు.





# కంప్యూటర్ పరిజ్ఞానం చాలా అవసరం

- కలెక్టర్ వీపీ.గౌతమ్

ఖమ్మం, జూన్ 19-కెరటం న్యూస్: నేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానం చాలా అవసరమని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం కొణిజేర్ల మండలం తనికెళ్ళ జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ఆర్ఐ ఫౌండేషన్, తానా సహకారంతో దాతలు తుళ్లూరు లెనిన్ చౌదరి, వెంకట జిల్లెళ్ళ మూడిచే ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్ ను కలెక్టర్ ప్రారంభించారు.



దాతలు పాఠశాలకు 10 కంప్యూటర్లు, 5 ఐరన్ గేట్లు, 9 ఐరన్ కిటికీలు, సైకిల్ స్టాండ్ ను సమకూర్చారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ, కంప్యూటర్ ల్యాబ్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంప్యూటర్ విద్య ఆవశ్యకత ను గుర్తించి, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ వారు, వారు పుట్టిన గ్రామానికి సేవ చేయాలనే తలంపుతో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుకు సహాయం చేశారన్నారు. ప్రభుత్వం చే పాఠశాలలో సౌకర్యాల లోటు ఉండకూడదని, మన ఊరు-మన బడి కార్యక్రమం క్రింద పాఠశాలకు రూ. 30 లక్షలు వెచ్చించి, డైనింగ్ హాల్, కాంపౌండ్ వాల్, త్రాగునీరు, టాయిలెట్ బ్లాక్, పాఠశాల మరమ్మతులు చేయించినట్లు ఆయన అన్నారు. ప్రభుత్వం చే అన్ని సౌకర్యాలు కల్పించి, ఉపాధ్యాయుల నియామకం చేసినందున, విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని ఆయన తెలిపారు. మంచిగా చదువుకొని, ఉత్తమ పౌరులుగా తయారవ్వాలన్నారు. వారానికి ఒక కంప్యూటర్ పీరియడ్ నిర్వహించాలని ఆయన అన్నారు. కంప్యూటర్ ట్యూటర్ ని ఒక సంవత్సరం పాటు దాతలే ఏర్పాటుచేస్తారని ఆయన తెలిపారు. పూర్తి స్థాయిలో విద్యార్థులు ఉపయోగించుకొనేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా డిప్లొమా చదివే చాణిక్యకు ఎన్ఆర్ఐ ఫౌండేషన్ చే సమకూర్చిన ల్యాప్ టాప్ ను కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో కొణిజేర్ల మండల విద్యాధికారి శ్యామ్సన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస సూరి, ఎంపిడిఓ రమాదేవి, తహసీల్దార్ సైదులు, దాత తుళ్లూరు లెనిన్ చౌదరి, జిల్లా ఎన్ఆర్ఐ ఫౌండేషన్ బాధ్యులు బాబూరావు, రామకృష్ణ, నాగేశ్వరరావు, రంగారావు, అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# అడపాల ఆశయ సాధనకు ఉద్యమించాలి

- సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు
- మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి పిలుపు

నేలకొండపల్లి: సిపిఐ(ఎం) సీనియర్ నాయకు లు, పార్టీ మాజీ మండల కార్యదర్శి అడపాల కోటేశ్వరరావు ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త ఉద్యమించాలని పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని అమ్మ గూడెంలో అడపాల కోటేశ్వరరావు 15వ వర్ధంతిని పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించా రు. తొలుత ఆయన స్తూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీ పతాకాన్ని పార్టీ మండల



కార్యదర్శి కె.వి రామిరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కోటేశ్వరరావు పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావంతో ప్రజా సమస్యల పరిష్కారానికి, పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. పార్టీ మండల కార్యదర్శిగా మండలంలో రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. గ్రామ సర్పంచిగా ప్రజల భాగస్వామ్యంతో గ్రామ సర్వతో ముఖాభివృద్ధికి ఎనలేని సేవలు అందించారన్నారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించి కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ ప్రజా సంపదను దోచిపెడుతుందని విమర్శించారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో, కేంద్రంలో బిజెపిని చిత్తుగా ఓడించేందుకు లౌకిక ప్రజాస్వామ్య శక్తులన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, రాసాల కనకయ్య, దేగల వెంకటేశ్వరరావు, రాసాల నవీన్, పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి అడపాల రమణ, గ్రామ సర్పంచ్ గండు సతీష్, వాసంశెట్టి నరసయ్య, అడపాల సత్యనారాయణ, వాసంశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హరితోత్సవ కార్యక్రమం

- తెలంగాణ హరితహారం దేశానికి ఆదర్శం: జడ్పీ చైర్మన్

మధిర, జూన్19 (కెరటం న్యూస్): తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం హరితోత్సవం రాష్ట్రవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సందర్భంలో మధిర మండలం కృష్ణాపురం (మునగాల) గ్రామం లో సర్పంచ్ బుర్రి సునీత అధ్యక్షతన జరుగుతున్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ తెలంగాణా ఏర్పడిన తరువాత మొక్కలు నాటే కార్యక్రమం హరితహారం కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం మొక్కలు నాటించి వాటిని సంరక్షించే కార్యక్రమం చేపట్టిన గొప్ప మహనీయుడు కేసీఆర్ అని హరితహారం కార్యక్రమం వల్ల రాష్ట్రంలో విరివిగా వర్షాలు కురుస్తున్నాయని ప్రతి ఒక్కరూ



మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరైనారు.

# సిపిఆర్‌పై అవగాహన

మధిర, జూన్19 (కెరటం న్యూస్): మండల పరిధిలోని పిహెచ్సి దెందుకూరు వైద్యులు డా పృథ్వీ మరియు పారా మెడికల్ సిబ్బందిచే సోమవారం ఉదయం నుండి పలుచోట్ల లైన్ డిపార్ట్మెంట్ కూ ఐసీడీఎస్ , ఫైర్ సిబ్బంది కీ తో పాటుగా కొన్ని ఎన్ జి ఒ సంఘ సభ్యులు అయినా టీవీఎం వాకర్స్ క్లబ్ సభ్యులకూ సంపూర్ణముగా గుండె జబ్బు -ప్రథమ చికిత్స సిపిఆర్ పై బొమ్మ ద్వారా డెమో చేసి చూపించినారు. ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన కలిగి ప్రాణ పాయ పరిస్థితి ల్లో ఈ సిపిర్ పద్దతి ద్వారా ప్రాణం పోయవచ్చు అని వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ వై వెంకటేశ్వరరావు మరియు ఫైర్ సిబ్బంది. మధిర మండల ఐసీడిఎస్ సిబ్బంది సీడీపీఓ శారదా శాంతి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ లు, పిహెచ్సి సూపర్ వైజర్ లు లంకా కొండయ్య, సుబ్బ లక్ష్మి, హెచ్ఇఓ గోవింద్, హెచ్వి కౌసల్య, మహాదేవపుర%శీ% పల్లె దవాఖాన ఎం ఎల్ హెచ్ పి ఐస్వర్య, హెచ్ఎ నాగేశ్వరావు, తది తరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తాసిల్దార్ వినతి పత్రం

మధిర, జూన్19 (కెరటం న్యూస్): తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షులు కొండా దేవయ్య పిలుపు మేరకు ఖమ్మం జిల్లా మధిర మండలం మున్నూరు కాపు సంఘం నాయకులు తాసిల్దారు జి. కృష్ణ కి మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్రం తరపున వినతి పత్రం సమర్పించినారు. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులు 40 లక్షల మంది పైగా ఉన్నారు రాష్ట్రంలో మున్నూరు కాపులు అందరు పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారిని అధిక శాతం కూలి నాలి చేసు కుంటూ వ్యవసాయ జీవనాధారం చేస్తున్నారని ఆర్థిక పరిస్థితులు అనుకూలిం చక ఉన్నత విద్యను అభ్యసించి లేదని విద్యా ఉపాధి ఉద్యోగ రంగాల్లో వెను కబడి ఉన్నారని కూలీలకు సరైన న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మున్నూ రు కాపు తరపున మధిర నియోజకవర్గం అధ్యక్షులు ఆళ్ల కృష్ణ మాట్లాడుతూ మా మున్నూరు కాపు ముద్దుబిడ్డల అభివృద్ధి కోసం మా న్యాయమైన కోరికలు మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మా న్యాయమైన కోరికలు . సుదీర్ఘకాలంగా మేము కోరుతున్న మున్నూరు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం దానికి 5000 కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 32 కేంద్రాల్లో ప్రతి జిల్లా కేంద్రాల్లో మున్నూరు కాపు విద్యార్థిని విద్యార్థుల హాస్టల్ భవనాల నిర్మాణం కోసం ఒక ఎకరం స్థలాన్ని కేటాయించి రెండు కోట్ల రూపాయల నిధులు కేటాయించాలి కోకాపేటలో మున్నూరు కాపు ప్రభుత్వం కేటాయించిన ఐదు ఎకరాల భూమి ఐదు కోట్ల రూపాయలు నిధులు ఏ విధంగా సరిపోవటం లేదని జనాభా నిష్పత్తి ప్రకారం దానిని రెట్టింపు చేయాలని కోరుతున్నాము మధిర మున్నూరు కాపు అధ్యక్షులు ఆళ్ల కృష్ణ డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ ము న్నూరు కాపు నాయకులు మండల కార్యదర్శి పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస రావు, మధిర టౌన్ కార్యదర్శి దేవిశెట్టి కృష్ణ ,మున్నూరు కాపు సభ్యులు శీపాల శెట్టి వెంకట్రావు, మిరియాల సీతారాములు ,తోట సాయి ,రామిశెట్టి నాగేశ్వరరావు, చలమల శ్రీనివాసరావు ,తాంద్ర తిరుమలరావు ,మత్తె నాగేశ్వరావు ,గుర్రం సురేష్ ,చెన్నం స్వామి, శాఖమూరి రంగారావు, గాజుల నాగేశ్వర రావు, ధనిశెట్టి సంపత్, ఇల్లూరు నవీన్, పెద్ద రెడ్డి సూరి, పోసపాడు సాంబశివరావు ,వలిశెట్టి రాజేష్, కంచర్ల శ్రీనివాసరావు, వి మురళీకృష్ణ, ఏం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి సిపిఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగతులు

- హాజరుకానున్న పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బీ.వెంకట్
- సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు

నేలకొండపల్లి : మండలంలోని మంద్రాజుపల్లి గ్రామంలో నేటి నుండి రెండు రోజులపాటు జరగనున్న సిపిఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. పార్టీ కార్యకర్తల్లో రాజకీయ సైదాంతిక అవగాహనను పెంచేందుకు ప్రజా సమస్యలపై ఉద్యమించేందుకు మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు మారుతున్న రాజకీయ సమీకరణలు, ప్రజా సమస్యలు, పాలకులు అనుసరిస్తున్న విధానాలపై తరగతులను బోధించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ తరగతులలో భాగంగా ఉదయం 9 గంటలకు జాతీయ అంతర్జాతీయ పరిస్థితులపై పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ తరగతి బోధిస్తారన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆర్ఎస్ఎస్ రాజకీయాలు- ప్రమాదాలు అనే అంశంపై పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ క్లాస్ చెబుతారన్నారు. బుధవారం ఉదయం 9 గంటలకు పార్టీ కార్యక్రమం- నిర్మాణం అనే అంశంపై పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, మధ్యాహ్నం 12 గంటలకు పార్టీ కర్తవ్యాలు అనే అంశంపై జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు తరగతి బోధిస్తారన్నారు. ఎన్ని అత్యవసర పనులు ఉన్న, రాజకీయ శిక్షణా తరగతుల ప్రాధాన్యతను గుర్తించి పార్టీ సభ్యులు సానుభూతిపరులు ప్రజాసంఘాల బాధ్యులు సోషల్ మీడియా బాధ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కేవీ రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ పాల్గొన్నారు.